పత్రికాప్రకటన విరవ జూన్ 7, 2018

కలక్టర్‌కు పటిక బెల్లంతో తులాభారం

నవ నిర్మాణ దీక్షలో ఏలేరు రైతులు కృతజ్ఞత

జిల్లాలలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రైతులకు రెండు పంటలకు సాగునీటి అందించడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా. పటిక బెల్లంతో తులాభారం వేసి సత్కరించారు. నవ నిర్మాణ దీక్ష 6వ రోజు గురువారం నాడు పిఠాపురం మండలం విరవ గ్రామంలో జరిగిన నవ నిర్మాణ దీక్ష కార్యక్రమాన్ని జిల్లా కలక్టర్ తో పాటు పిఠాపురం శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ కూడా తులాభారంతో సత్కరించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు కాలువ నుండి తమకు రెండు పంటలకు సాగునీరు అందుతుందని ఆదే విధంగా వరి పంట దిగుబడి 40 బస్తాల నుండి 50 బస్తాలకు పెరిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కలక్టరుకు ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా పండించిన బియ్యాన్ని బహుమతి గా అందజేసారు. ఈ సందర్భంగా కలక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలు ద్వారా పంట దిగుబడి పెరిగాయని జిల్లాలలో నవ నిర్మాణ దీక్ష కార్యక్రమాన్ని గత 6 రోజులుగా గ్రామస్థాయి, మున్సిపల్ వార్డు స్థాయి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి రోజు వివిధ అంశాలపై జరిగే చర్చలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పిఠాపురం నియోజక వర్గం అభివృద్ధికి శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ కృషి చేస్తున్నారని దీనిలో భాగంగా విరవ గ్రామ అభివృద్ధికి పలు ప్రతిపాదనలు తన దృష్టికి తెచ్చారని అన్నారు. ఈ సందర్భంగాశాసన సభ్యులు వర్మ మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం మెట్ట ప్రాంత రైతులకు వరమని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న నవ నిర్మాణ దీక్ష కార్యక్రమం ద్వారా అభివృద్ధి పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా నవ నిర్మాణ దీక్షపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు కళాజాతం పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శీమంతం నిర్వహించారు. లబ్దిదారులకు కొత్త పింఛన్లు, చంద్రన్న భీమా మొత్తాన్ని కూడా అందజేసారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, జెడ్‌పిటిసి బల్ల అప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు తమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మల్లం నీటి సంఘ అధ్యక్షులు సఖుమళ్ల నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)